23 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- 10 రోజులపాటు నిర్వహణ
- 25 లేదా 26న బడ్జెట్

హైదరాబాద్, జూలై 18 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 23న ప్రారంభంకానున్నాయి. దాదాపు 10 రోజులపాటు ఈ సమావేశాలు కొనసాగుతాయి. 25 లేదా 26న బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 'రికార్డ్ ఆఫ్ రైట్స్'(ఆర్ వోఆర్) బిల్లును ఈ సమావేశాల్లోనే ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే నెల 3 నుంచి అమెరికాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో దాదాపు 10 రోజులు సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. కంటోన్మెంట్ శాసనసభ్యురాలిగా ఉన్న సమయంలో మరణించిన లాస్య నందితకు సభ సంతాపం తెలుపనుంది.

వాలంతరి డీజీగా కృష్ణారెడ్డి

మంచిర్యాల సీఈగా శివకుమార్

హైదరాబాద్, జూలై 18 (నమస్తే తెలంగాణ): నీటిపారుదలశాఖ ఎస్ఈ బీవీ కృష్ణారెడ్డిని వాలంతరి డీజీగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇరిగేషన్‌శాఖ సర్కిల్-2లో ఎస్ఈ శివకుమార్‌ను మంచిర్యాల సీఈగా నియమిస్తూ గురువారం ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీచేశారు.

నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్‌పై దృష్టి పెట్టండి

- ఇరిగేషన్ అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- నాలుగు వారాలకోసారి ప్రాజెక్టుపై సమీక్ష

హైదరాబాద్, జూలై18 (నమస్తే తెలంగాణ): నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సాగునీటిపారుదలశాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్‌పాటిల్, ఈఎన్సీ అనిల్‌కుమార్, ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ రమణారెడ్డి, ఇతర అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా లిఫ్ట్ పనుల గ్రౌండింగ్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు నీరందుతుందని వెల్లడించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై ప్రతీ నాలుగు వారాలకోసారి సమీక్షిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కొడంగల్‌లో ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మద్దూరు రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణంపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

- **ప్రకృతి వనంలో సేదదీరుతూ...**

గ్రామీణ ప్రాంత ప్రజలు సాయంత్రం వేళల్లో సేదతీరడానికి ప్రతి పల్లెలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెప్రకృతి వనాలను నిర్మించింది. పచ్చని మొక్కలను పెంచి పార్కులను తీర్చిదిద్దింది. అందులో భాగంగానే.. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే)లో పల్లెప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసింది. గురువారం సాయంత్రం గ్రామానికి చెందిన ఓ తాత, ఓ అవ్వ తమ మనవరాలితో కలిసి ఊయ్యాల ఊగుతూ ఆనందంగా గడిపారు. కబుర్లు చెప్పుకుంటూ సాయంత్రాన్ని ఆస్వాదిస్తున్న దృశ్యాన్ని 'నమస్తేతెలంగాణ' కెమెరా క్లిక్‌మనిపించింది.

–ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్

డీజీపీ గారూ ఇదేం భాష?

- లారీ డ్రైవర్‌పై చేయిచేసుకున్న ట్రాఫిక్ ఎస్సై
- వినరాని, రాయలేని భాషలో దుర్భాషలు
- సోషల్ మీడియాలో వీడియో వైరల్
- ప్రజలే జీతాలిస్తున్నారని గుర్తుంచుకోవాలి
- కేటీఆర్ ట్వీట్.. జవాబివ్వాలని డీజీపీకి డిమాండ్
- ఆ పోలీసు అధికారిని బదిలీ చేసినట్టు వివరణ

హైదరాబాద్, జూలై 18 (నమస్తే తెలంగాణ): డీజీపీ గారూ ఇదేం భాష.. ఇటీవల కొందరు పోలీసులు పలుచోట్ల ప్రజలపై తీవ్ర దుర్భాషలాడిన ఘటనలు వెలుగు చూస్తున్నాయి.. ఓఆర్ఆర్‌పై ట్రాఫిక్ ఎస్సై దాడి, దుర్భాషలాడిన ఘటన వెలుగుచూసింది. ఇది పోలీస్ శాఖకు, మీకు అంగీకారయోగ్యమేనా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఓఆర్ఆర్ గండి మైసమ్మ ఆలయ సమీపంలో గురువారం ట్రాఫిక్ ఎస్సై ఓ వాహనదారుడిపై చేయిచేసుకొని దుర్భాషలాడిన వీడియోపై కేటీఆర్ స్పందించారు. ప్రజల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై, మాట్లాడుతున్న భాషపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వినరాని, వార్తా పత్రికల్లో రాయలేని భాషలో సాధారణ పౌరులపై పోలీస్ సిబ్బంది విరుచుకుపడుతున్నారని విమర్శించారు. పోలీసులకు, ప్రభుత్వ సిబ్బందికి ప్రజలే జీతాలు చెల్లిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, ప్రజలతో పోలీసులు ప్రవర్తిస్తున్న తీరు అనేకసార్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. పదుల సంఖ్యలో సోషల్ మీడియాలో వీడియోలు వస్తున్నా ఉన్నతాధికారులు స్పందించడం లేదని పేర్కొన్నారు. ప్రజలతో వ్యవహరించే విషయంలో పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సలహా ఇచ్చారు. ఓఆర్ఆర్‌పై ట్రాఫిక్ ఎస్సై దౌర్జన్యం, దుర్భాషల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై గురువారం ట్వీట్ చేసిన కేటీఆర్.. డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆ స్టేషన్ నుంచి బదిలీ చేశాం: పోలీస్‌శాఖ

కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన ఫిర్యాదు మేరకు తెలంగాణ పోలీస్ శాఖ స్పందించింది. లారీ డ్రైవర్‌పై దాడి చేసి, దుర్భాషలాడిన ట్రాఫిక్ ఎస్సై ఘటన సైబరాబాద్ జీడిమెట్ల ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో జరిగినట్టు ఉన్నతాధికారులు తెలిపారు. బాధ్యుడైన అధికారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. సదరు ఎస్సైని ఆ స్టేషన్ నుంచి బదిలీ చేశామని ఎక్స్‌లో పేర్కొన్నారు.

చెట్టొకట్టైతే.. విత్తనం మరొకటవుతుందా?

'చెట్టు ఒకట్టైతే విత్తనం మరొకటవుతుందా? పాలించేటోడు ఎట్లుంటడో! కింద వ్యవస్థ కూడా అట్లనే ఉంటది' అని బీఆర్ఎస్ పార్టీ ఓఆర్ఆర్‌పై ట్రాఫిక్ ఎస్సై ఘటనను అభివర్ణించింది. ఔటర్ రింగ్ రోడ్డు గండి మైసమ్మ దగ్గర లారీ డ్రైవర్‌పై చేయిచేసుకొని దుర్భాషలాడిన ట్రాఫిక్ ఎస్సై తీరును ఆక్షేపించింది. తప్పు చేస్తే జరిమానా విధించాలి లేదా కేసు నమోదు చేయాలి. కానీ తీవ్ర దుర్భాషలాడటం ఏంటి? అని ప్రశ్నించింది. ఫ్రెండ్లీ పోలీసింగ్ తీసేసి బూతుల పోలీసింగ్ తెచ్చుడేనా మీ మార్పు? అని నిలదీసింది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేసింది.

ఏడో విడత గ్రీన్ ఇండియా చాలెంజ్‌కు పిలుపునిస్తున్న మాజీ ఎంపీ సంతోష్‌కుమార్

5 రోజుల్లో ఏడో విడత గ్రీన్ ఇండియా చాలెంజ్

- రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్‌కుమార్ వెల్లడి

హైదరాబాద్, జూలై 18 (నమస్తే తెలంగాణ): ఏడో విడత గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమాన్ని మరో ఐదు రోజుల్లో ప్రారంభించనున్నట్టు రాజ్యసభ మాజీ సభ్యుడు, గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త సంతోష్‌కుమార్ తెలిపారు. భారతదేశాన్ని హరితమయంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు 'హర హైతో భారా హై- గ్రీన్ ఇండియా చాలెంజ్' (భూమి పచ్చగా ఉంటే లోకం నిండుగా ఉంటుంది)లో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. భూమిని చల్లగా ఉంచేందుకు, జీవజాతుల ప్రాణాలను కాపాడేందుకు అందరం మొక్కలు నాటుదామని గురువారం ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. వాతావరణ సమత్యులత, జీవజాతుల ప్రాణాలను రక్షించడంలో పచ్చదనం పాత్ర చాలా కీలకమైనదని, ఈ పచ్చదనాన్ని కాపాడుకోవడానికే 'హర హైతో భారా హై- గ్రీన్ ఇండియా చాలెంజ్' ఉద్యమం పుట్టిందని గుర్తుచేశారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్ఫూర్తితోనే పచ్చదనం పెంపునకు కృషి చేస్తున్నట్టు సంతోష్‌కుమార్ వెల్లడించారు.

ఆదిలాబాద్ వైస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

- పదవి కోల్పోయిన కాంగ్రెస్ వీసీ జహీర్‌రంజానీ
- అనుకూలంగా ఓటు వేసిన ఐదుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు

ఆదిలాబాద్ బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట సంబురాలు చేసుకుంటున్న మాజీ మంత్రి జోగు రామన్న, బీఆర్ఎస్ నాయకులు

ఆదిలాబాద్, జూలై 18(నమస్తే తెలంగాణ): ఆదిలాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు జహీర్‌రంజానీపై బీఆర్ఎస్, బీజేపీతోపాటు సొంత పార్టీకి చెందిన కాంగ్రెస్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి, ఆదిలాబాద్ ఆర్డీవో వినోద్‌కుమార్ అవిశ్వాస తీర్మాన సమావేశం నిర్వహించారు. తీర్మానానికి అనుకూలంగా 34 మంది ఓటు వేయడంతో వైస్ చైర్మన్ జహీర్‌రంజానీ తన పదవిని వదుకోవాల్సిన పరిస్థితి నెలకున్నది. కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు కౌన్సిలర్లతో పాటు 19 మంది బీఆర్ఆర్ కౌన్సిలర్లు, తొమ్మిది మంది బీజేపీ, ఒక ఎంఐఎం కౌన్సిలర్ అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. కాంగ్రెస్ వైస్ చైర్మన్‌కు వ్యతిరేకంగా సొంత పార్టీ కౌన్సిలర్లు ఓటు వేయడం చర్చనీయంశంగా మారింది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన జహీర్‌రంజానీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. సొంతపార్టీ నేతలు ఆయన రాకను వ్యతిరేకించారు. వైస్ చైర్మన్ పదవిని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసినా ఫలించలేదు. మాజీ మంత్రి జోగు రామన్న, బీఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యాలయం ఎదుట సంబురాలు చేసుకున్నారు.

'దాశరథి' పురస్కారం కోసం కమిటీ

హైదరాబాద్, జూలై 18 (నమస్తే తెలంగాణ): దాశరథి కృష్ణమాచార్య అ వార్డు-2024కోసం సాహితీవేత్తను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం ఆరుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. కవి డాక్టర్ ఎన్ గోపి అధ్యక్షతన సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మెంబర్ కన్వీనర్‌గా, విశ్రాంత ప్రొఫెసర్ కేతవరపు కాత్యాయని, కవి జయరాజు, అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, మహబూబ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ సీతారామ్ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ సాహితీ రంగంలో విశిష్ట సేవ లందించిన కవులు, సాహితీవేత్తల్లో ఒకరిని ఎంపికచేసి వారి పేరును ప్రభుత్వానికి నామినేట్ చేస్తుంది. ఎంపికైన వారికి ఈ నెల 22న దాశరథి కృష్ణమా7/18/2024 9:04:35 PMచార్య జయంతి సందర్భంగా జ్ఞాపికతోపాటు రూ. 1,01,116 నగదు బహూకరిస్తారు.

మరణించిన కౌలు రైతు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న జస్టిస్ చంద్రకుమార్

కౌలు రైతులపై ప్రభుత్వానికి పట్టేంపేది?

- రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ నిలదీత

హైదరాబాద్ (ఖైరతాబాద్), జూలై 18: కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'కౌలు రైతులు అప్పు చేసి పంట సాగు చేస్తున్నారు. ఒకవేళ పంట దెబ్బతింటే ఏం చెయ్యాలో దిక్కుతోచక ఆత్మహత్య చేసుకుంటున్నారు. సామాన్య రైతులకు అమలు చేస్తున్న పంట నష్టపరిహారాన్ని పెంచి కౌలు రైతులకు కూడా ఇస్తే బాగుంటుంది. పంట బీమా కూడా వర్తింపజేస్తే మేలు జరుగుతుంది' అని పేర్కొన్నారు. కౌలు రైతును ఆదుకునేందుకు రుణమాఫీ తరహాలో ఏదైనా ఆర్థికసాయం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు రూ.10వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. తెలంగాణ విఠల్, టీజీకేడీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, సోమిడి శ్రీనివాస్, జీఎల్ నరసింహారావు, పాండురంగాచారి పాల్గొన్నారు.

టీచర్లు వేధిస్తున్నారని డీఈవో ఫిర్యాదు

- ఒత్తిడి తట్టుకోలేక నిజామాబాద్ రూరల్ పోలీసులకు కంప్లైంట్

నిజామాబాద్ డీఈవో దుర్గాప్రసాద్

ఖలీల్‌వాడి, జూలై 18: కొంత మంది ఉపాధ్యాయులు, మాజీ టీచర్లు తనను మానసికంగా వేధిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. ఉద్యోగుల బదిలీల విషయంలో తనపై తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని వాపోయారు. ఇటీవల జరిగిన పదోన్నతుల్లో సిరికొండ మండలంలో పలు అక్రమాలు జరిగాయని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపించాయని, పలువురు టీచర్లు సైతం తమకు అన్యాయం జరిగిందంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే కొందరు టీచర్లు తనను వేధిస్తున్నారని ఇటీవల రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు శంతన్, స్కూల్ అసిస్టెంట్ బాలయ్య, ఇతరులు తనపై వ్యక్తిగతంగా ప్రకటనలు చేస్తూ మానసిక క్షోభకు గురిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్టు వివరించారు. ప్రతి విషయానికి కార్యాలయానికి వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పారు. వారి వల్ల తనతోపాటు తన కుటుంబం కూడా ఇబ్బంది పడుతున్నదని, ఈ ఒత్తిడిని తట్టుకోలేకే పోలీసులకు ఫిర్యాదు చేశానని డీఈవో స్పష్టం చేశారు.

బీసీలకు మొండి'చెయ్యే'నా!

- రిజర్వేషన్లు లేకుండానే స్థానిక ఎన్నికలకు కుట్ర
- బీసీ జన సభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ విమర్శ

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బహిరంగ లేఖను విడుదల చేస్తున్న రాజారాంయాదవ్

ఖైరతాబాద్, జూలై 18: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు మొండిచేయి చూపించే ప్రణాళికతో ఉన్నదని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రిజర్వేషన్లు లేకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని పేర్కొన్నారు. సమగ్ర కుల గణన, 42 శాతం రిజర్వేషన్లపై రెండు నెలలుగా బీసీ జనసభ, బీసీ కులాలు, సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి సోయి రావడం లేదని విమర్శించారు. మొక్కుబడిగా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి చేతులు దులుపుకున్నారని, ప్రణాళికబద్ధమైన కార్యాచరణకు ప్రయత్నం చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటికి ఏడు నెలలు కాలయాపన చేశారని, ఇప్పుడు చట్టపరమైన సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొందరు ప్రైవేట్ వ్యక్తులతో కేసులు వేయించి, రాజ్యాంగ సంక్షోభం నెపంతో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా కుట్రలు చేస్తున్నట్టు తమ వద్ద సమాచారం ఉన్నదని తెలిపారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న వైఖరి, ఆయన వ్యాఖ్యలే నిదర్శనమని పేర్కొన్నారు. ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం.. కులగణన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని, మాజీ మంత్రి జానారెడ్డి సలహాలు తీసుకోవాలని సెలవిచ్చారని అన్నారు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 65 సీట్లు కేటాయించాలని, కానీ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం కనీసం 34 సీట్లు రావాలని, కాని 20 మాత్రమే ఇచ్చారని, అందులోనూ ఓడిపోయే పాతబస్తీ సీటును బీసీకి ఇచ్చారని అన్నారు. కుల గణనపై కాంగ్రెస్ ప్రభుత్వ స్పష్టమైన వైఖరి ప్రకటించకుంటే త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామ ని హెచ్చరించారు. సమావేశంలో హిం దూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కరుణాకర్ ముదిరాజ్, న్యాయవాద జేఏసీ అధ్యక్షుడు గోవర్ధన్, ఎంబీసీ సంఘం జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ సభ్యుడు నరహరి, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి రాజు, ఓయూ విద్యార్థి సంఘాల జేఏసి అధ్యక్షుడు లింగం, తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు బారి అశోక్ పాల్గొన్నారు.

tanla

TANLA PLATFORMS LIMITED

CIN: L72200TG1995PLC021262
Regd Office: TANLA TECHNOLOGY CENTRE, HITECH CITY ROAD, MADHAPUR, HYDERABAD - 500081
Tel: 040-40099999 | Fax: 040-23122999
Website: www.tanla.com | E-mail: Investorhelp@tanla.com

Extract of the statement of consolidated unaudited financial results for the quarter ended June 30, 2024

₹ in Lakhs, except per share data

Particulars	Quarter ended			Year ended
	June 30, 2024 Unaudited	March 31, 2024 Refer note 6	June 30, 2023 Unaudited	March 31, 2024 Audited
Total income from operations (net)	1,01,181.97	1,03,149.19	91,636.91	3,97,043.06
Net profit for the period before tax	17,389.20	16,190.62	16,998.81	68,340.44
Net profit for the period after tax	14,122.30	13,022.71	13,540.41	54,831.55
Total Comprehensive income	14,130.86	13,013.31	13,508.95	55,047.85
Equity Share Capital (Face value of Re. 1/- each)	1,344.60	1,344.60	1,344.00	1,344.60
Other equity	-	-	-	1,92,833.63
Earnings per share (Re. 1/- each)				
Basic:	10.50	9.69	10.07	40.79
Diluted:	10.49	9.67	10.07	40.71

Notes:

1. The above unaudited consolidated and standalone financial results of Tanla Platforms Limited ('the Company') for the quarter ended June 30, 2024, which have been prepared in accordance with the Indian Accounting Standards prescribed under Section 133 of the Companies Act, 2013, read with relevant rules issued thereunder, other accounting principles generally accepted in India and guidelines issued by Securities and Exchange Board of India, were reviewed and recommended by the Audit Committee and approved by the Board of Directors at their meeting held on July 18, 2024. The statutory auditors have carried out limited review of above said results.
2. **ValueFirst Acquisition:** The Company had completed the acquisition of ValueFirst Digital Media Private Limited (including subsidiaries) on July 03, 2023, resulting in ValueFirst becoming a wholly owned subsidiary. The consolidated financial results for the quarter ended June 30, 2023 do not include the results of ValueFirst and its subsidiaries. Accordingly, the consolidated results of quarter ended June 30, 2023 are not comparable with the quarter ended June 30, 2024 and March 31, 2024.
3. The Company and its subsidiaries operate in a single segment as "CPaaS Provider".
4. The basic EPS and diluted EPS for the quarters have not been annualised.
5. The Unaudited financials results for the quarter ended June 30, 2024 are available on the Company's website (www.tanla.com) and on the websites of BSE (www.bseindia.com) and NSE (www.nseindia.com).

Key standalone information: ₹ in Lakhs

Particulars	Quarter ended		
	June 30, 2024 Unaudited	March 31, 2024 Refer note 6	June 30, 2023 Unaudited
Revenue from operations (net)	23,992.63	26,358.98	24,724.78
Profit before tax	2,141.67	8,807.12	1,422.15
Profit after tax	1,702.43	8,092.40	1,047.37

6. The figures for the quarter ended March 31, 2024 are the balancing figures between the audited figures in respect of the full financial year and the published year to date figures upto the third quarter of the financial year ended March 31, 2024.
7. Previous period/year figures have been regrouped/reclassified where necessary, to conform to current period/year classification.

Gurugram
July 18, 2024

For and on behalf of Board of Directors
Sd/-
D Uday Kumar Reddy
Chairman & CEO
DIN: 00003382